## INCE కోపరేటివ్ సొసైటి సర్క్యులర్ నెం. 02/ 2025-26

# ప్రతినిధుల మహాజన సభను జయప్రదం చేయండి !
# డిబిఎఫ్ పథకంలో చేరండి, పథకాలు ద్వారా ఆర్థిక సహాయం చేసిన సొసైటీ!!
# సొసైటీలో ఫిక్సడ్ డిపాజిట్ చేయండి అధిక వడ్డీ పొందండి!!!

**గౌరవ సభ్యులారా !**

మన సొసైటి 2025-26 సంవత్సర ప్రథమార్ధ ప్రతినిధుల మహాజన సభను తేది 30-08-2025 (శనివారం) న సాయంత్రం 6.00 గం.లకు బొట్టా నరశింగరావు విజ్ఞాన కేంద్రం కాన్ఫరెన్సు హాలు, కంచరపాలెం హైవే రోడ్, ఊర్వశి జంక్షన్ దగ్గర జరుపుటకు పాలకవర్గం నిర్ణయించింది.

**మహాజన సభ ఎజెండా : 1) సంతాప తీర్మానం 2) కార్యదర్శినివేదిక 3) 2024-25 ఆర్థిక సంవత్సరపు ఆడిట్ రిపోర్టును, వాస్తవంగా జరిగిన ఖర్చులను ఆమోదించుట గురించి 4) 2024-25 ఆర్థిక సంవత్సరపు లాభాల పంపిణి 5) ఋణ పరిమితి పెంపు 6) విద్యా ప్రోత్సాహకాలు అమలు 7) బకాయిదారులపై చర్యలు 8) వరుసగా మూడు మహాజన సభలకు హాజరుకాని వారి గురించి 9) అధ్యక్షుని అనుమతితో ఇతరములు.**

మహాజనసభకు ప్రతినిధులందరూ తప్పక హాజరై జయప్రదం చేయాలని కోరుతున్నాము. మహాజన సభ నివేదికను సభ్యులకు వారి యూనిట్లు, సెంటర్/డిపార్టుమెంటులలో అందజేయడం జరుగుతుంది. నివేదికను పరిశీలించి ఏమైనా సలహాలు సూచనలు ఉన్న యెడల తేది 28-08-2025 లోగా సొసైటి కార్యాలయానికి రాతపూర్వకంగా గాని, ఇమెయిల్ ఐడి incecs@gmail.com ద్వారా గాని తెలియజేసిన వారికి మహాజన సభలో వివరణ ఇచ్చుటకు వీలు కలుగుతుందని విజ్ఞప్తి చేస్తున్నాము.

**డిఆర్‌బిఎఫ్ మరియు డిబిఎఫ్ సహాయం చెల్లింపు :** మన సొసైటి సభ్యులు దివంగత ఏ.అచ్చయ్య గారు, జి ఎల్ నెం. 10857, ఎంప్లాయి నెం.10060, సెంటర్ నెం.77, MEPS, ND(V) గారికి సొసైటీలో ఉన్న రుణమొత్తాన్ని మాఫీ చేయడం జరిగింది. మిగిలిన డి ఆర్ బి ఎఫ్ రూ. 1,86,078/- లు మరియు మరణ సహాయ నిధి (డిబిఎఫ్) రూ. 5,00,000/- ల చెక్కులని గౌరవ ASD(V) గారి చేతుల మీదుగా తేది 13-08-2025న వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది.

**డిబిఎఫ్ పథకంలో చేరని సభ్యుల కొరకు :** ఈ పథకమును తేది 1-05-2022 న ప్రారంభించాము. ఈ పథకంలో సభ్యులు నెలకి 150 రూపాయలు చెల్లిస్తారు. ఎటువంటి మరణముతోనైన సభ్యులు చనిపోతే, వారి కుటుంబమునకు 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం సొసైటి అందజేస్తున్నది. ప్రారంభంలో చేరిన వారితో పాటు ఈ పథకం మీద పాలకవర్గం సభ్యులకు అవగాహన కలిగించిన తర్వాత 202 మంది సభ్యులు పథకం ప్రారంభం నుండి 150 రూపాయలు చొప్పున చెల్లించి డిబిఎఫ్ లో చేరారు. నేటికీ ఈ పథకంలో 7089 సభ్యులు చేరారు. ఇంకా 316 మంది పథకంలో చేరకుండా ఉన్నారు. గౌరవ అడ్మిరల్ సూపరింటెండెంట్ గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అడ్వైసరీ లాన్ మెసేజ్ ద్వారా అన్ని డిపార్టుమెంటులకు సొసైటి డిబిఎఫ్, ప్రమాద బీమా పథకాలలో చేరి లబ్ధి పొందాలని సందేశం పంపించారు. అన్ని యూనియన్లు, వర్క్స్ కమిటీ, అసోసియేషన్స్ సమావేశంలో నాయకులుగా వారందరినీ చేరమని చెప్పడంతో పాటు వారి డిపార్టెంట్లో పని చేస్తున్న వారిని చేర్పించమని విజ్ఞప్తి చేశారు. సభ్యుల ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన డాక్ యార్డ్ యాజమాన్యానికి సొసైటి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఇప్పటికైనా చేరని నాయకులు అందరూ పథకంలో చేర ని, వారి పరిధిలో చేరని సభ్యులను చేర్పించాలని ప్రత్యేక విజ్ఞప్తి చేస్తున్నాము.చేరని సభ్యుల వివరాలు డిపార్టెంట్లకు ఇప్పటికే పంపించి ఉన్నాము. **సభ్యుల సూచన మేరకు పథకంలో చేరే సభ్యుల సౌకర్యార్థం 3 రికవరీలలో మొత్తం రుసుమును చెల్లించుటకు లేదా వారి త్రిఫ్ట్ డిపాజిట్ నుండి రికవరీ చేసుకునే అవకాశం ఇవ్వాలని పాలకవర్గం నిర్ణయం చేయడం జరిగింది.** 316 మంది సభ్యులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

**సొసైటి ఫిక్సడ్ డిపాజిట్లు గురించి :** మన సొసైటి సభ్యులకు త్రిఫ్ట్, లోన్ త్రిఫ్ట్ మీద వడ్డీ, లాభాల పంపిణీకి సుమారు 5 కోట్ల రూపాయలు అవసరమవుతాయి. ఇప్పుడు సొసైటీ పెంచే రుణాలు అవసరమైన వారికి చెల్లించాలన్నా నిధులు అవసరం ఉన్నది. కావున సభ్యులు వారి యొక్క మిగులు నిధులను సొసైటీలో డిపాజిట్లుగా వేసి తోటి సభ్యులకి సహాయ పడాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

మన సొసైటి అతి తక్కువ వడ్డీకి అవసరమైన సభ్యులకు రుణాలు మంజూరు చేయగలుగుతున్నామంటే దానికి ముఖ్య కారణం మన సభ్యులు సొసైటీలో దాచుకున్న ఫిక్సడ్ డిపాజిట్లు. ఈరోజు మన సొసైటీని కార్పొరేటు బ్యాంక్లకు ధీటుగా నడపగలుగుతున్నామంటే కారణం అదే.మిగులు నిధులున్న సభ్యులు మన సొసైటీలో ఆ నిధులు దాచుకున్నట్లయితే, మన తోటి సభ్యులకు సహాయపడినట్లు వుంటుంది. ఇతర సంస్థలు ఇచ్చేదానితో పోల్చితే ఎక్కువ ఆదాయమూ వస్తుంది. సభ్యుల ప్రయోజనార్థం ప్రతి నెల వడ్డీని అసలుకు కలిపి తర్వాత నెల వడ్డీ లెక్క కట్టే పద్ధతిని మనం (మంత్లీ ఎక్యుములేషన్ సిస్టం) అనుసరిస్తున్నాము. ఇది ఇతర బ్యాంకులు, సొసైటీలు మూడు నెలలకు లేదా ఆరు నెలలకు వడ్డీని ఎక్యుములేట్ చేసే పద్ధతిని అనుసరిస్తారు. అందుకే మన సొసైటీలో డిపాజిట్ చేసిన వారికి అధిక వడ్డీ వస్తున్నది. సభ్యులు తమ మిగులు నిధులను సొసైటీలో డిపాజిట్ వేయడం ద్వారా 8 శాతం వడ్డీ, సీనియర్ సిటిజన్స్ 8.25 శాతం వడ్డీ పొందాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ సొసైటి మీది, నాది, మనది. దీనిని కాపాడుకోవలసిన బాధ్యత మనందరి మీద ఉంది.

అభినందనలతో...
పాలకవర్గం తరపున
యడ్ల అంజని రాజేష్, కార్యదర్శి

విశాఖపట్నం
**16-8-2025**

**ఐ ఎన్ సి ఇ కోపరేటివ్ సొసైటి**

**INCE CO-OPERATIVE SOCIETY** **Circular No. 02 / 2025-26**

# MAKE SUCCESS THE REPRESENTATIVE GENERAL BODY MEETING !

## JOIN THE DBF SCHEME, FINANCIAL ASSISTANCE PROVIDED BY THE SOCIETY THROUGH ITS SCHEMES !!

# MAKE A DEPOSIT IN SOCIETY AND GET HIGH INTEREST !!!

**Respected Members!**

The Board of Management has decided to hold the First Bi-annual Representatives' General Body Meeting for the year 2025-26 on 30-08-2025 (Saturday) at 6:00 PM at Botta Narasinga Rao Vignana Kendram Conference Hall, near Urvasi Junction, Highway Road side, Kancharapalem, Visakhapatnam.

**Agenda of the General Body : 1) Condolence Resolution 2) Secretary's Report 3) Approval of the Audit Report and actual expenditures for the financial year 2024-25 4) Distribution of Profits for the financial year 2024-25 5) Enhancement of Loans 6) Educational Merit Scholarships 7) Action Against Defaulters 8) About Representatives Absent Three Consecutive General Body Meetings 9) Any other Agenda points with the permission of the President.**

We request all representatives to attend without fail and make the meeting a grand success. The General Body Meeting report will be distributed to members at their respective units, centres/departments. Members who have any suggestions or feedback after reviewing the report may submit them in writing or by email to incecs@gmail.com on or before 28-08-2025, so that clarifications can be provided during the meeting.

**Payment of DRBF and DBF Assistance :** Our Society member Late A. Achayya, GL No. 10857, Employee No. 10060, C No. 77, MEPS, ND(V) had his outstanding loan with the Society waived off. The remaining DRBF amount of Rs.1,86,078/- and Death Benefit Fund (DBF) amount of Rs. 5,00,000/- were handed over to his family members by the respected ASD(V) on 13-08-2025.

**For members who not joined the DBF Scheme :** This scheme was started on 01-05-2022, under which members pay of Rs. 150 per month. Upon the death of any member, regardless of the cause, the Society extends financial assistance of Rs. 5 lakh to the member's family. Initially, after awareness was created among members, 202 members joined the scheme from the start by paying Rs. 150 per month. As of now, 7,089 members have joined the scheme, but 316 members have yet to join.

The Respected Admiral Superintendent has taken special interest and issued an advisory LAN message to all departments, encouraging members to join the Society's DBF and Personal Accident insurance schemes to avail the benefits. Union leaders, works committees, and association leaders have also been requested to encourage their colleagues to join. The Society extends special thanks to the Dockyard Management for giving utmost priority to members' welfare.

We urge all remaining leaders to enrol themselves and bring in the members under their purview who have not yet joined. The list of non-enrolled members has already been sent to the respective departments. **In accordance member's suggestions, the Board of Management has decided to allow the total dues for enrollment to be paid in three recoveries or recovered from the member's Thrift Deposit for convenience.** We appeal to the 316 remaining members to make use of this opportunity.

**Fixed Deposits :** To meet requirements for paying interest on Thrift Deposits, loan thrift deposits, and profit distribution to members, the Society requires around Rs. 5 crore. Additional funds are also needed to disburse the enhanced loan amounts to members in need. We therefore appeal to members to deposit their surplus funds with the Society to help fellow members.

The reason we are able to grant loans to members at very low interest rates is because of the fixed deposits made by our members. This strong deposit base has enabled the society to operate on par with corporate Banks. When members deposit their surplus funds with our Society, it helps their fellow members and also earns more income than other organisations.

For the benefit of members, we follow a Monthly Accumulation System, where interest is added to the principal every month and the next month's interest is calculated on the updated amount. This results in higher returns compared to other banks or societies that follow an accumulated interest quarterly or half-yearly. We therefore request members to deposit their surplus funds with the Society to earn 8% interest, and 8.25% interest for senior citizens. **This Society is yours, mine, and ours. It is our responsibility to protect and strengthen it.**

With regards
On behalf of the Board of Management
Y A Rajesh, Secretary
**INCE Co-operative Society**

Visakhapatnam
**16-8-2025**